సమన్వయంతో పని చేయాలి

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, డిసెంబర్ 8 : అభివృద్ధి చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం అధ్యక్షతన సమావేశం జరిగింది. వివిధ వివిధ శాఖల వారీగా 20 అంశాలపై చర్చించారు. అధికారులు వారి శాఖల వారీగా చేపట్టిన పనులను సమావేశంలో సభ్యులకు వివరించారు. కొంత మంది సభ్యులు ఆయా శాఖలకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు కొన్ని పనులపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. సమావేశంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ మందడి చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ఎం మమత, ఎంపీడీవో సంధ్య, తహసీల్దార్ గౌతం, వ్యవసాయ శాఖ అధికారి రాగమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

జాతీయస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన విద్యార్థి శివకుమార్

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 8: చెన్నైలో జరుగనున్న సౌత్ జోన్ యూనివర్సిటీ జాతీయస్థాయి పరుగు పందెం పోటీలకు షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి శివకుమార్ ఎంపికయ్యారు. శివకుమార్‌ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ కమల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రవీందర్‌రెడ్డి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. జాతీయస్థాయి పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు, అధ్యాపకులు ప్రోత్సాహంతోనే క్రీడల్లో రాణిస్తున్నానని, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని విద్యార్థి శివకుమార్ తెలిపారు.

బోగస్ ఓట్లను తొలగించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, డిసెంబర్ 8 : ఓటరు జాబితాలో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని శుక్రవారం తహసీల్దార్‌కు సురంగల్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. సురంగల్ గ్రామంలో కొన్ని బోగస్ ఓట్లు ఉన్నాయని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారి ఓట్లతో పాటు ఇతర ప్రాంతాల వలస కూలీల ఓట్లను కొంత మంది రాజకీయ నాయకులు తమ అవకాశాల కోసం నమోదు చేయించారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, నాయకులు అవుసుల భాస్కరాచారి, నిర్దుల మహేందర్‌రెడ్డి, కందికొండ నర్సింహాగౌడ్, కర్రెగొల్ల యాదగిరియాదవ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★ Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మొక్కల పరిశీలన

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 8: మున్సిపాలిటీలో హరితహారం కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నది. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మొత్తం 1.09 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నారు. వివిధ నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టారు. దాదాపు 60 వేల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఇంటి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంచి, వాటి సంరక్షణ చూసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో మున్సిపాలిటీలో 38 వేల మొక్కలు నాటారు. రహదారులకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని మున్సిపాలిటీ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పీ శివకుమార్ తెలిపారు. పల్లె ప్రకృతి వనాల్లో సైతం ఇప్పటికే భారీగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు, అవి ఏపుగా పెరిగేందుకు వీలుగా సంరక్షణ బాధ్యతలు చేపడుతున్నట్టు శివకుమార్ చెప్పారు. ఇండ్లకు మొక్కలు తీసుకున్న వారు సైతం వాటిని జాగ్రత్తగా పెంచాలని కోరారు.

కుంట్లూరు రోడ్డులో మొక్కల పెంపకాన్ని పర్యవేక్షిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శివకుమార్

కుసుమ పంటతో లాభాలు ఎక్కువ

కొత్తూరు, డిసెంబర్ 8: కుసుమ పంట వేస్తే పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువగా ఉంటాయని మహబూబ్‌నగర్ ఏరువాక సెంటర్ కోఆర్డినేటర్ డా. చిరుమర్తి భరత్‌భూషణ్‌రావు అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్, కుమ్మరిగూడ, కొత్తూరు తదితర ప్రాంతాల్లో వేసిన కుసుమ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఇచ్చిన కుసుమ విత్తనాలతో వేసిన పంటనలు ఆయన పరిశీలించారు. అంతే కాకుండా రైతులు విత్తుకున్న ఇతన రకాలను కూడా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుసుమ పంటకు వర్షపాతం పెద్దగా అవసరం లేదన్నారు. వానకాలంలో మొక్కజొన్న వేసి ఆ తర్వాత యాసంగిలో కుసుమ పంట వేసిన పొలాల్లో కత్తెర పురుగు ఆశించిందని రైతులు వివరించారు. ఆ పురుగు నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఎమ్మెల్యే యాదయ్యను కలిసిన నేతలు

షాబాద్, డిసెంబర్ 8: చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని కొమరబండ గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన గెలుపుకోసం సహకరించిన బీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కొమరబండ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అవాంచా దేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్ : ఎమ్మెల్యే యాదయ్యను కలిసి అభినందనలు తెలుపుతున్న నాయకులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

మొయినాబాద్ : బీఆర్ఎస్‌కు అధికారం రాలేదని ఎవ్వరూ అధైర్యపడొద్దని, ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. పలువురు కలిసి ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రావూఫ్, డైరెక్టర్ భిక్షపతి గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, నాయకులు రాంచంద్రయ్య, గడ్డం అంజిరెడ్డి, సురేందర్‌గౌడ్, భాస్కరాచారి, పరమేశ్, అరవింద్, ముజ్జు, సురేశ్‌యాదవ్, కృష్ణ, మైసయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డి, కాలె యాదయ్యలను పలువురు నేతలు శుక్రవారం వారి నివాసాల్లో వేర్వేరుగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మద్దెల జంగయ్య తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన స్వామివారి ప్రసాదం (లడ్డూ)ను ఎమ్మెల్యే యాదయ్యకు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు చింతకింది నాగార్జునరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ మద్దెల జంగయ్య, సాయినాథ్, చందు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

● పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష

యాచారం, డిసెంబర్8: మండలంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో శుక్రవారం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమిపై చర్చించారు. బీఆర్ఎస్ ఓటమితో కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దన్నారు. రానున్న స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరవ్వాలన్నారు. సమావేశంలో కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శివలీల, బీఆర్ఎస్ నాయకులు వడ్డెమోని కిషన్, రమేశ్, బోడ కృష్ణ, గణేశ్, దోస మహేశ్, సురేశ్, ప్రవీణ్ తదితరులున్నారు.

పింఛన్ కోసం ప్రజా దర్బార్‌లో దరఖాస్తు

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 8 : నూతన ప్రభుత్వంలో జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన గండు రవీందర్ అనే దివ్యాంగుడు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ప్రజా దర్బార్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కకు నేరుగా తన దరఖాస్తును అందించాడు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

ఎమ్మెల్యే రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8 : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన మల్‌రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం పంచాయతీరాజ్ ఎస్ఈ సురేందర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డిలతో పాటు పలువురు పంచాయతీరాజ్ అధికారులు శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛాలందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కడ్తాల్, డిసెంబర్ 8 : మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షబ్బీర్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు తరపున జడ్పీటీసీ రూ.5 వేలు, వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.10 వేలు, సర్పంచ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, రామచంద్రయ్య, జహంగీర్‌అలీ, రవూఫ్, జావిద్, జంగయ్య, రమేశ్, పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప స్వామి ఆలయ 16వ వార్షికోత్సవం

చేవెళ్లటౌన్, డిసెంబర్ 8: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 16వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు స్వాములు శుక్రవారం తెలిపారు. ఉదయం 6 నుంచి 7గంటల వరకు పంచామృత మహా అభిషేకం, విశేష అలంకరణ పుష్పాభిషేకం హారతి, హోమం పూర్ణాహుతి, 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, 9 గంటలకు మహాపడిపూజ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962